RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శుక్రవారం19 జులై2024 పేజీలు : 6

Digital Edition

## రైతుబంధు నిధులు దారి మళ్లింపు

### 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్

**మన సాక్షి గొంతుక డెస్క్:**

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు.



## కవితకు ఎయిమ్స్ పరీక్షలకు కోర్టు ఆదేశం

### జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు పొడిగింపు



మన సాక్షి గొంతుక,న్యూఢిల్లీ

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్ చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగించింది. కవిత అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. అస్వస్థత కారణంగా ఇటీవలే దీన్ దయాళ్ ఆసుపత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించి నట్లుగా కోర్టుకు సీబీఐ, ఈడీ తరపున లాయర్లు వివరించారు.

## రాక్షస పాల న పై ప్రజాపోరాటం చేద్దాం

మన సాక్షి గొంతుక డెస్క్



ఏపీలో సాగుతోన్న రాక్షస పాల నపై ప్రజాపోరాటం చేద్దామని వైఎస్సార్సీపీ అధ్య క్షుడు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండలో బుధవారం వైఎస్సార్సీపీ కార్యకర్త రషీద్ను టీడీపీ కార్యకర్త నడిరోడ్డుపై పాశ వికంగా హత్య చేసిన విషయం విదితమే. ఈ ఘట న గురించి తెలియగానే బెంగళూరులో ఉన్న వైఎస్ జగన్ వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడుతో ఫోన్లో మాట్లాడారు. రషీద్ కుటుంబానికి అండగా నిలవాలని ఆదేశించారు.గురు వారం బెంగళూరు నుంచి తాడేపల్లిలోని నివా సానికి చేరుకున్న వైఎస్ జగన్.. అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడు గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో హత్యలు, అత్యాచారాలు, విధ్వంసాలు జరిగిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై అధికారంలోకి వచ్చిన పార్టీ దృష్టి పెట్టాలిగానీ.. వైఎస్సార్సీపీని అణగదొక్కాలనే కోణంలో దారు ణాలకు పాల్పడటం హేయమన్నారు.

కొత్తగా కొలు వుదీరిన ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని అనుకున్నామని.. కానీ అధికారంలోకి వచ్చిన నెల న్నరలోనే హత్యలు, అత్యాచారాలు, విధ్వంసాలకు రాష్ట్రాన్ని చిరునామాగా మార్చేశారని తెలిపారు. వినుకొండలో రషీద్ను పాశవికంగా హత్య చేయడం అందుకు పరాకాష్ట అన్నారు. ఈ ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే పుంగనూరులో ఎంపీ మిథున్రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డెప్పపై టీడీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డాయని మండిపడ్డారు.

## వరంగల్ కు రానున్న రాహుల్ గాంధీ

### శనివారం ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మన సాక్షి గొంతుక డెస్క్:**



ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రధానప్రతిపక్ష నేత రాహుల్గాంధీ వరంగల్ లో పర్యటించనున్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈ నెలాఖరున రైతు రుణ మాఫీ కృతజ్ఞత సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కాను న్నారు. 2022, మే 6న ఇదే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాహుల్గాంధీ ముఖ్య అతిథిగా రైతు సంఘర్షణ సభ నిర్వహించిన సంగతి తెలిసిందే.సభలోనే ఆయన రైతు డిక్లరేషన్ను ప్రకటించారు. రూ.2 లక్షల మేరకు రైతుల రుణా లను మాఫీ చేయనున్నట్లు ప్రకటించడంతోపాటు 2023 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోనూ చేర్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. మొదటి విడతగా రూ. లక్ష వరకు రాష్ట్రవ్యాప్తంగా 10,83,004 రైతు కుటుంబాలకు రూ.6,093.93 కోట్ల రుణాలను మాఫీ చేసింది.మూడు విడతల్లో రూ.2 లక్షల మేర ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో హామీని అమలు చేసేందుకు కృషి చేసిన నేతలకు కృతజ్ఞతలు తెలిపేందుకు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని టీపీసీసీ యోచి స్తోంది. రాహుల్గాంధీని ముఖ్యఅతిథిగా ఆహ్వానించేందుకు సీఎం రేవంత్రెడ్డితోపాటు ముఖ్యులు శనివారం ఢిల్లీ కి వెళ్లనున్నారు.

## 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**మన సాక్షి గొంతుక డెస్క్:**



ఈ నెల 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 24 నుంచి శాసనమండలి సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు నోటిఫికేషన్ గవర్నర్ రాధాకృష్ణన్ విడుదల చేశారు. తొలిరోజైన 23న ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగించనున్నారు. 24 ఉదయం 10 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సెషన్ లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుంది రేవంత్ సర్కార్.. మొత్తంగా 10 రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించాలని ప్రభుత్వ భావిస్తునట్లు సమాచారం .

## రుణమాఫీ అమలు చేశాం...

### రైతులను రారాజులు చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం:ముఖ్యమంత్రి

**మన సాక్షి గొంతుక డెస్క్:**



వ్యవసాయాన్ని పండుగలా మార్చి, రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చరిత్రాత్మక విజయమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ, తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం.. రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా, యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం ఉద్ఘాటించారు.రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు మాటలు చెప్పే అలవాటు గాంధీ కుటుంబానికి లేదని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనం లాంటిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలోనైనా, ఆరు గ్యారంటీల అమలు విషయంలోనైనా, నేటి రైతు రుణమాఫీ విషయంలోనైనా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ముఖ్యమంత్రి తెలిపారు.రైతు రుణమాఫీ తొలివిడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 577 రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేలాదిమంది రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రూ.1లక్ష లోపు అప్పులున్న రైతులు ఈరోజుతో రుణ విముక్తులయ్యారని, జులై చివరిలోగా రూ.1.5లక్షల రుణాలున్నవారు, ఆ తర్వాత రూ.2లక్షల రుణాలున్నవారి ఖాతాల్లోనూ డబ్బులు వేసి ఆగస్టు నెల పూర్తి కాకముందే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని సీఎం చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 8 నెల్లోనే ప్రజలకు రూ.29వేల కోట్ల విలువైన సంక్షేమాన్ని అందించామని సీఎం తెలిపారు.అనంతరం పలువురు రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు శ్రీ కె కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు శ్రీ దామోదర రాజనర్సింహ, శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ జూపల్లి కృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## సవాల్ చేసిన వారు పారిపోతున్నారు

**మన సాక్షి గొంతుక డెస్క్:**

ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీమంత్రి హరీశ్ కు సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా కౌంటర్ వేశారు. రాజీనామా చేయాలని తాము ఎవర్నీ అడగబోమన్నారు. సవాలు చేసిన వారిని మేం రాజీనామా చేయమని మేం అడగం..ఎలాగు వారు పారిపోతారని తెలుసు. అయితే కాంగ్రెస్ అంటే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సోనియా, రాహుల్ గాంధీ మాటిస్తే అది శిలాశాసనం... రాజకీయ ప్రయోజనాల కోసం వాళ్లు మాటివ్వబోరని చెప్పారు రేవంత్.



# హైమద్ అలీ ఆదర్శనీయం....



ఉత్తరప్రదేశ్ యువకుడిని సోదరునికి అప్పగిస్తున్న దృశ్యం
తప్పిపోయిన ఉత్తరప్రదేశ్ నివాసికుటుంబ సభ్యులకు అప్పగించిన హైమద్
మన సాక్షి గొంతుక/ న్యూస్

పాపన్నపేట మానసికస్థితి సరిగా లేని ఓయూకుడిని చేరదీసి, అతడి కుటుంబంకులకు అప్పగించి పరమత సహనం చాటుకున్నాడు పాపన్నపేట గ్రామానికి చెందిన హైమద్ అలీ, వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ముజాఫర్ నగర్ జిల్లా సోంజలి గ్రామానికి చెందిన గుల్షన్ 20 సంవత్సరాలు, 18 రోజుల కిందట తప్పిపోయి రైల్వే కి హైదరాబాద్ కు వచ్చాడు, మానసిక స్థితి సరిగా లేని అతడు నాలుగు రోజుల కిందట కాలినడక పాపన్నపేట మండలం కుర్తివాడ గేటు వద్దకి కాలినడక వచ్చాడు స్థానికులు అనుమానంతో కొట్టడంతో, స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చాయి దుకాణం యజమాని హైమద్ అలీ చేరదీశారు, నెమ్మదిగా అతని దగ్గర వివరాలు సేకరించి గూగుల్ మ్యాప్ ద్వారా అతని ఊరిని గుర్తించాడు అక్కడి దుకాణదారులకు ఫోన్ చేసి చెప్పాడు అతని సోదరుడు అమీన్ పాపన్నపేటకు రాగా అతనికి తన తమ్ముడిని అప్పగించడం జరిగింది

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు::జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
ప్రతి రోజూ వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరిగే రుణమాఫీ వివరాలను అందించాలి
మన సాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి



బ్యాంకులకు వచ్చే రైతుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బ్యాంక్ మేనేజర్లు సమన్వయంగా వ్యవహరించాలిరైతు రుణమాఫీ పై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్లిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుగురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంకు మేనేజర్ తో గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సమీక్షలో లి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్లి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న45 వేల 882 మంది రైతుల241.82 కోట్ల రూపాయల రుణాల సోమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 12-12-2018 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారుప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సోమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ ఎల్ డి ఎం, నరసింహమూర్తి, బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంక్ మేనేజర్లు కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలకు బయలుదేరిన భజన భక్తులు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా మండలంలోని కట్కూరు,భజన భక్తులు,తిరుమల తిరుపతిలో ఈనెల 20వ తేదీన జరగనున్న అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొనడానికి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు గ్రామం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరడం జరిగింది , అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భక్తిని అవలంబించుకోవాలని, భగవంతుని నిరంతరం పూజించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో చింతల బాలయ్య , ముశినిబాబు ,పోలోజు రాంబ్రహ్మం ,కనకచారి, గర్దాస్, వెంకటేశ్వర్లు ముసినీ మహేష్ బల్లదామోదర్, వల్లబోజు భాస్కరాచారి ,భైరగోని కనకయ్య గౌడ్ ,సాయికుమార్, గంజి గోపాల్ ,ఓరుగంటి శ్రీనివాస్ ,గంగిశెట్టి శ్రీనివాస్, ముసిని భానుచందర్, గుంటిపల్లి సత్యనారాయణ, రెడ్డెం విజయ్, బండి రామిరెడ్డి, ముర్రోజు బుచ్చయ్య చారి, తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరి వెళ్లారు

# ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన




రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీప మల్లేష్, షాద్ నగర్ ముదిరాజ్ సంఘము నాయకులు
మన సాక్షి గొంతుక /జులై 18/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఇటీవలే ఎన్నికైన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజు గారిని,రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీప మల్లేష్,షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పూలే బొకే మరియు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు అంచరాములు, అందే పైలయ్య, చింతగూడెం అంజయ్య, షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ , కార్యవర్గ సభ్యులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, వి ట్యాల శ్రీకాంత్ ముదిరాజ్,కేశంపేట మండల్ అధ్యక్షులు శనముని శ్రీశైలం ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఫిషరింగ్ ఉపాధ్యక్షుడు తుమ్మల గోపాల్ ముదిరాజ్ , మంగ మధు ముదిరాజ్ నందిగామ మండల అధ్యక్షుడు మెకం రాజు, కొత్తూరు మండల అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, మల్లేష్ పోలేమోని, శీను వి ట్యాల, అజయ్ వర్మ ,వీరితోపాటు పెద్దలు గౌరవ సభ్యులు సురేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో పైలయ్య, విట్యాల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతరం ముదిరాజుల ప్రయోజనాలకు పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ఒక దిక్సూచిగా ప్రతి ఒక్క ముదిరాజు ఎదిగేందుకు మన ఒక వారధిగా నిలబడి సహాయ సహకారాలు అందిద్దామని అన్నారు.ముదిరాజుల ఐక్యతతో ముందుకెళ్ళినప్పుడే భవిష్యత్తు తరాలు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన జ్ఞానేశ్వర్ ని ఘనంగా సన్మానించారు.

# పండుగ సాయన్న ఎక్కడ కాలుపెడితే అక్కడ పండుగే

శంషాబాద్ పట్టణ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ కుమార్మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడలో పండుగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ నివాళులర్పించిన
శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం నాయకులు
మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో





ముదిరాజ్ సంఘం సభ్యులు పండుగ సాయన్న సామాజిక సేవ ట్రస్ట్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ వారి ఆహ్వానం మేరకు వెళ్లి పండగ సాయన్న విగ్రహావిష్కరణలో పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది. సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ. ఆకలితో అలమటిస్తూ, భయభ్రాంతులకు గురవుతున్న అనేక గ్రామాలకు పండుగ సాయన్న వస్తే అక్కడ అందరికి కడుపునిండా భోజనం పెట్టి ఆదరించి పండుగ వాతావరణం రావటంతోనే ఆయనకు పండుగ సాయన్న అనే పేరు వచ్చిందని శంషాబాద్ మునిసిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మహబూబ్ నగర్ టౌన్ లో అలాగే హన్వాడ మండలంలో పండగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూస్వామ్య వ్యవస్థను ఎదిరించి పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప వీరుడు అని కొనియాడారు.ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన పండుగ సాయన్న జానపదాల్లో సజీవంగా నిలిచిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాలపై మహాలక్ష్మి ఓసిపి నందు అవగాహన కార్యక్రమం

చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి
మన సాక్షి గొంతుక, జూలై 18. (చెన్నూర్)




తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంట్- నార్కోటెక్ డే. కార్యక్రమం లో భాగంగా ఈరోజు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మి ఓసిపిలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం రామకృష్ణాపూర్ ఎస్ఐ. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి. ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ. ఓసిపి లేబర్ తో మాట్లాడుతూ.. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని సీఐ అన్నారు. వారి పిల్లలను గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసు కొనవద్దని చెప్పారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. అవగాహనా కార్యక్రమంలో 70 మంది ఓసిపి లేబర్స్ పాల్గొన్నారు.

# మల్లంపేట రైతు వేదికలో సంబరాలు



మనసాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ హయాంలో నెలల వ్యవధిలో రుణమాఫీ రైతుల జీవితంలో చారిత్రాత్మక గుర్తుగా నిలుస్తుంది.మల్లంపేట రైతువేదిక వద్ద గురువారం రైతులు సంబరాలు నిర్వహించారు.2 లక్షల రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమాన్ని మల్లంపేట రైతు వేదికలో కాంగ్రెస్ శ్రేణులు,రైతులతో కలిసి (టీవీలో)వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు.వేదిక ప్రాంగణంలో బాణాసంచా కాల్చారు.మిఠాయి స్వీట్స్ తినిపించుకున్నారు.ఇందులో భాగంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి నాగం కృష్ణ,విస్తరణ అధికారులు నాగరాజు,జనార్దన్,రజిత,అభిలాష్,ఆసిఫ్,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,డిఎల్ పివో మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,బాపురెడ్డి,గౌస్ పాషా,మోహన్ రెడ్డి,హీరాలాల్,ముశెట్టి కిష్టయ్య,నరేందర్ గౌడ్,క్యాస గల్ల ప్రవీణ్ గౌడ్,దోసని సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# నా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించారు



అధికారులు ఆదుకోవాలని బాధిత రైతు చిర్ర శ్రీనివాస్ రెడ్డి వేడుకోలు
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జిల్లా:

జనగామ మండలం గానుపహాడ్ గ్రామంలోని ఓ సర్వే నెంబర్ లో గల తన 3 ఎకరాల వ్యవసాయ భూమిని ఓ పార్టీ నాయకుడు దౌర్జన్యంగా ఆక్రమించాడని బాధిత రైతు చిర్ర శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.తనకు అధికారులు న్యాయం చేయాలని తనకు ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ వినూత్న రీతిలో ధర్నా చేపట్టారు.కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ సివిల్ కేసులో పోలీసుల జోక్యం ఏంటని,ఇదేంటని ప్రశ్నించినందుకు తనతో పాటు మరో ఏడుగురు గ్రామస్థులపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.గుండె జబ్బుతో బాధపడుతున్న తనను పోలీసుల వేధింపుల నుండి రక్షించాలని మీడియా ముఖంగా వేడుకున్నారు.

# రైతన్నకు మాట ఇచ్చాం. నిలబెట్టుకున్నాం

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం







జనగామ జిల్లా బచ్చన్నపేట కేంద్రంలో జిల్లాఅధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు,బచ్చన్నపేట మండల కాంగ్రెస్, పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి పాలాభిషేకం చేశారు.రైతులతో రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బచ్చన్నపేట రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ పై అవాక్కులు చెవాకులు పేల్చడం, అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలోనిర్వహించుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఇజ్జగిరి రాములు, నల్ల నాగుల వెంకటాచారి , జిల్లెల్ల దయాకర్ రెడ్డి, జిల్లా సందీప్, బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి రాజేష్ ఖన్నా, ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, మట్టి బాలరాజు, గంగం బుచ్చిరెడ్డి, ఎద్దు హరీష్, జంగిలి స్వామి, రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, పిన్నింటి కావ్య రెడ్డి, మండలఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వేణు వందన, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గణపురం నాగేష్, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి అంబాల ఆగయ్య, ఆరేళ్ల భాస్కర్, బాబు, చింతల కర్ణాకర్, గంగరబోయిన మహేందర్, గంగరబోయిన ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ గొప్ప విషయం



మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రైతు రుణమాఫీ ప్రక్రియను 2024 జూలై 18 గురువారం నుండి ప్రారంభించడం గొప్ప విషయమని మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం పాపన్నపేటలో దుర్గమ్మ గైనీ వద్ద హస్తం శ్రేణులు,రైతులతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు.రాష్టంలో ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందనీ,ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు.ఇందులో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ఆకుల శ్రీనివాస్,గౌస్ పాషా,నరేందర్ గౌడ్,ముశెట్టి కిష్టయ్య,కిషన్ రెడ్డి,తూర్పునగేష్,విట్టల్,లక్ష్మణ్,శ్రీను క్యస గాళ్ళ ప్రవీణ్ ప్రవీణ్ గౌడ్ గౌడ్ ఎండి హాఫీజ్ ఎండిఅబెడ్ ఎండి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడీ బాట



మనస్సాక్షి గొంతుక/ న్యూస్ మెదక్ ప్రతినిధి

కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు తలిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగిందనిసీడీపీఓ కృష్ణవేణి , తెలిపారుఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను ,0-5ఏళ్ల పిల్లల అభివృదులను మరియు అంగన్వాడీ సర్వీసెస్ గురించి సీడీపీఓ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో%ంబజూవతీజఱంశీతీ% విజయలక్ష్మి, పోషన్ అభియాన్ కో %శీతీసఱఅఞ్శీతీ% కల్యాణి %ూాష్ం% సురేఖ అండ్ మంజుల పాల్గొన్నారు



## తడ్కల్ లో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రైతులు

కంగ్టి, జూలై 18, మన సాక్షి గొంతుక :-




సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని రైతు వేదికలో గురువారం సాయంత్రం రైతు రుణమాఫీ కార్యక్రమంపై ఆన్లైన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసే వీడియో కాన్ఫరెన్స్ స్వయంగా రైతులు తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు విడుదల వారిగా రుణ మాఫీ చేస్తున్నామని తెలిపారు. గురువారం లక్ష రూపాయిలు ఉన్నవారికి వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని తెలిపారు. రేషన్ కార్డ్ రుణమాఫీకి ప్రామాణికం కాదు, పట్టా పాస్ బుక్ ఉన్న వారందరికీ రుణమాఫీ వస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేరుగా రైతులతో మాట్లాడారు. రుణమాఫీ చేసినందుకు సంతోషంగా ఉందని రైతులన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి, ఏఈఓలు సంతోష్, వెంకటేశం, హనుమాన్లు, నాగేందర్, వంశీ, సంధ్య, గీత, సొసైటీ చైర్మన్ మారుతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. మల్లారెడ్డి, నాగన్న, పెద్ద మల్లారెడ్డి, డాక్టర్ హమీద్, బాబు సాబ్, బాలప్ప, బ్రహ్మానందరెడ్డి, జ్ఞానేశ్వర్, మనోహర్, తట్టి వీరేశం, మనోహర్ పటేల్, సంతోష్ రెడ్డి, భగవాన్ సమీర్, బంజ గుండప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

## తడ్కల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



కంగ్టి, జూలై 18, మన సాక్షి గోంతుక :-

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించే గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం ముఖ్యమంత్రి ఇరవంతి రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ రుణాలను చెల్లించడానికి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా, కంగ్టి మండల తడ్కల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై, మల్లారెడ్డి, పెద్ద మల్లారెడ్డి, బాబు సాబ్, బాలప్ప, బ్రహ్మానందరెడ్డి, మనోహర్, తట్టి వీరేశం భగవాన్ సమీర్, ఆకుల రాములు, విట్టల్, సయ్యద్, బాబు సాబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే-దేశ సౌభాగ్యశ్రీ

డాక్టర్ హెచ్ వీరబాబు....

మన సాక్షి గొంతుకమధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో కృష్ణాపురం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది.

ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు విద్యార్థులకు చేతుల శుభ్రత, శారీరక శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, జ్వరాలు, ఆటలు,ఫిట్నెస్ పై ఆరోగ్య అవగాహనకల్పించడం జరిగినది. విద్యార్థులు భోజనశాల, భోజన పదార్థాలను పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపల్స్ శ్రీమతి సుష్మ,శ్రీమతి రేగండ్ల శ్రావణి, హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు స్టాఫ్ నర్స్ శాంత కుమారి, ప్రవల్లిక ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.





## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఇడుపుల రాజు



మన సాక్షి గొంతుక/ జూలూరుపాడు/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్...జూలూరుపాడు మండలంలోని పుల్లుడు తండాకు కు చెందిన లావుడియా శాంతి ఇటువలె ఓ ప్రమాదంలో అనారోగ్యపాలై మంచానికే పరిమితమైనది. విషయం తెలుసుకున్న జెపిఆర్ఎస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అతి చిన్న వయసులోనే జె పి ఆర్ ట్రస్ట్ స్థాపించి పేదలకు వికలాం గులకు ట్రస్టు ద్వారా సేవ చేస్తూ పేదల మన్నలను పొందుతున్నారు. ఈ సందర్భంగా రాజును మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నరేందర్. గుమ్మడి హరి. పురేటి నరేష్ చారి తదితరులు పాల్గొన్నాం



## ఘనంగా హరికుమార్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల, కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ రెడ్డబోయిన హరికుమార్ జన్మదిన వేడుకలు పలు పార్టీల నాయకుల, జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు జంగిలి సాయిబాబా లు శాలువాలతో సత్కరించి కేకులు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నాం

